పెండ్లి చేసుకుంటానని సహజీవనం.. ఆపై మోసం.. యువకుడు అరెస్ట్

హిమాయత్‌నగర్ , మార్చి 22: పెండ్లి చేసుకుంటానని సహజీవనం చేసి.. మోసం చేసిన ఓ యువకుడిని నారాయణ గూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా, ఖానాపురం ప్రాంతానికి చెందిన మల్లెల శ్రీనివాస్ చారి (30) నగరానికి వచ్చి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ యువతి(30) గాంధీనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్న ఈ క్రమంలో 2018లో శ్రీనివాస్‌చారితో పరిచయం ఏర్పడి ప్రేమకు దారి తీసింది. పెండ్లి చేసుకుంటానని చెప్పగా హిమాయత్‌నగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకుని మూడేండ్ల పాటు కలిసి సహజీవనం చేశారు. ఇటీవల పెండ్లి చేసుకోవాలని యువతి వత్తడి చేయగా.. దాటవేస్తూ ఆమెను దూరం పెట్టడం మొదలు పెట్టాడు. మోసపోయానని గ్రహించిన ఆ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి శనివారం నిందితుడు శ్రీనివాసచారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సీనియర్ ప్రొఫెసర్ లక్ష్మణమూర్తి మృతి

సిటీ బ్యూరో, మార్చి 22 (నమస్తే తెలంగాణ): సీనియర్ ప్రొఫెసర్ ఎస్.లక్ష్మణమూర్తి శనివారం మృతి చెందారు. ఈయన కాకతీయ యూనివర్సిటీలో సంస్కృతం స్కాలర్‌గా సేవలందించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. నేడు ఉదయం 10 గంటలకు పంజాగుట్ట మహా ప్రస్థానంలో అంత్యక్రియలు చేపట్టనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

20 తులాల బంగారు ఆభరణాలు చోరీ

వెంగళరావునగర్, మార్చి 22 : ఇంట్లోని అల్మారాలో దాచిన 20 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం .. వెస్ట్ శ్రీనివాసకాలనీలో నివాసం ఉండే టి.శైలజ.. ఈనెల 16న 20 తులాల బంగారు ఆభరణాలైన 6 గాజులు, 2 చైన్‌లను అల్మారాలో పెట్టారు. శుక్రవారం అల్మారా తెరిచి చూస్తే బంగారు ఆభరణాల బ్యాగు కనిపించలేదు. మూడ్రోజులుగా ఇంట్లో ముగ్గురు కార్పెంటర్లు పనిచేశారని, వారిపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యంషాపు దక్కలేదని..విదేశీ మద్యం స్మగ్లింగ్

నగరంలో యథేచ్ఛగా విక్రయాలు..

బషీర్‌బాగ్‌లోని గోదాంపై ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు..

రూ.22లక్షల విలువ చేసే విదేశీ మద్యం పట్టివేత..

ఇద్దరు అరెస్ట్...మరో ముగ్గురిపై కేసు నమోదు..

సిటీబ్యూరో, మార్చి 22 (నమస్తే తెలంగాణ): అతనో మద్యం వ్యాపారి....దాదాపు 8 సంవత్సరాలుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా టెండర్లలో మద్యం షాపులను దక్కించుకుంటూ వ్యాపారం చేశాడు. కానీ దురదృష్టవశాత్తు 2023లో జరిగిన మద్యం టెండర్లలో అతడికి మద్యం షాపు దక్కలేదు. దీంతో సదరు వ్యాపారికి ఢిల్లీలో ఉన్న పరిచయాలతో గుట్టుచప్పుడు కాకుండా నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఢిల్లీకి చెందిన కొందరు వ్యక్తులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున అక్కడి నుంచి విదేశీ మద్యాన్ని నగరానికి స్మగ్లింగ్ చేస్తూ, మద్యం షాపు దక్కని లోటును తీర్చుకుంటున్నాడు. ఈ క్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు నిర్వహించి.. ఇద్దరిని అరెస్ట్ చేసి, విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్ కథనం ప్రకారం...నగరంలోని దోమలగూడకు చెందిన హరీశ్ కుమార్ హిర్వాణి మద్యం వ్యాపారి. దాదాపు 8సంవత్సరాలకు పైగా కోఠిలో న్యూసిటీ పేరుతో మద్యం దుకాణం నిర్వహించాడు. అయితే 2023లో జరిగిన మద్యం షాపుల టెండర్లలో హరీశ్ మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు రూ.20లక్షలు ఖర్చు చేసి.. వేర్వేరుగా 10దరఖాస్తులు వేశాడు. అయినా అతడికి మద్యం షాపు దక్కలేదు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన హరీశ్.. ఏలాగైన మద్యం షాపు దక్కని లోటును తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం ఢిల్లీలో తనకు ఉన్న పరిచయాలను ఉపయోగించుకుని అక్కడి నుంచి పెద్ద ఎత్తున విదేశీ మద్యంను గూడ్స్ వాహనాల్లో నగరానికి తెప్పిస్తున్నాడు. వాటిని నగరంలోని బషీర్‌బాగ్, కేఫ్ బహార్ రెస్టారెంట్ సమీపంలో ఉన్న తన టాటా వాటర్ గోదాంలో నిల్వ చేసి, పరిచయమున్న వారికి విక్రయిస్తున్నాడు. ఒక్కో విదేశీ మద్యం బాటిల్‌పై కనీసం రూ.2వేల లాభం వచ్చే విధంగా చూసుకుని మార్కెట్ ధరకంటే తక్కువగా విక్రయిస్తుండడంతో చాలా మంది హరీష్ వద్ద విదేశీ మద్యం కొనుగోలు చేస్తున్నారు. నిందితుడు దాదాపు 14నెలలుగా ఈ దందా నడుపుతున్నాడు. మద్యం దందాపై సమాచారం అందుకున్న హైదరాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్ తన బృందంతో కలిసి శనివారం బషీర్‌బాగ్‌లోని కేఫ్ బహార్ రెస్టారెంట్ సమీపంలో ఉన్న టాటా వాటర్ ఏజెన్సీ గోదాంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ప్రధాన నిందితుడు హరీష్‌కుమార్ హిర్వాణి, సికింద్రాబాద్‌కు చెందిన విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేసి, గోదాంలో నిలువ ఉంచిన 24రకాల 233 ఢిల్లీ ఫారిన్ లిక్కర్ బాటిళ్ళతో పాటు కారు, రెండు సెల్‌ఫోన్‌లు, రూ.35వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ప్రధాన నిందితుడికి విదేశీ మద్యం సరఫరా చేస్తున్న ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌లపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కేఏబీ శ్రాస్తి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ అనిల్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున విదేశీ మద్యం పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐ శీనివాస్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, సాయికుమార్, ప్రసాద్, గోపాల్, నవీన్, తరుణి,రాజ్ ఠాకూర్‌లను ఆబ్కారీ ఈడీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

స్వాధీనం చేసుకున్న విదేశీ మద్యంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

కల్తీ వెల్లుల్లి తయారీ కేంద్రాలపై పోలీసుల దాడి

మలక్ పేట, మార్చి 22: మూసీ పరివాహక ప్రాంతాల్లో తయారు చేస్తున్న కల్తీ వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాలపై సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నాణ్యతలేని కుళ్ళిపోయి దుర్వాసన కొడుతున్న కల్తీ వెల్లుల్లి పేస్ట్ , ముడి పదార్థాలను మూసీలో పారబోశారు. పోలీసుల వివరాల ప్రకారం.. చాదర్ ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రసూల్‌పురా వినాయక వీధి ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నాణ్యతలేని కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఆలేటి శృతిల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. కుళ్లిపోయి కంపు కొడుతున్న అల్లం, వెల్లుల్లి పేస్టును తయారు చేసి అమ్ముతున్నట్లు గుర్తించి.. వాటిని మూసీలో పారబోశారు. నిర్వాహకులు దాంట్లో ఎసిటిక్ యాసిడ్ ను మిక్స్ చేసి మార్కెట్లో విక్రయిస్తున్నారని గుర్తించారు. తయారీ కేంద్రాలకు ఎలాంటి అనుమతులు కూడా లేవని అక్రమంగా తయారు చేస్తున్నట్లు గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

ఆటో డ్రైవర్‌పై దాడి.. ముగ్గురు నిందితులు అరెస్ట్

శంషాబాద్ రూరల్ : ఆటో డ్రైవర్‌పై దాడిచేసి ఆటోను తీసుకెళ్లిన కేసులో శంషాబాద్ రూరల్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ నరేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఉప్పల్ మేడిపల్లి ప్రాంతానికి చెందిన బ్రహ్మయాదవ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 12న రాత్రి బండ్లగూడ ప్రాంతానికి చెందిన మహమ్మద్ రషీద్, బాలాపూర్‌కు చెందిన షేక్ హసనుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్‌లు ఆటో బుక్ చేసుకున్నారు. ఉప్పల్ నుంచి శంషాబాద్ మీదుగా మండలంలోని రాయన్నగూడ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆటోను రోడ్డు పక్కన ఆపి మూత్రవిసర్జన చేయాలని కిందకు దిగిన ఆ ముగ్గురు వ్యక్తులు.. డ్రైవర్ బ్రహ్మయాదవ్‌పై దాడిచేసి ఆటోను తీసుకుని పారిపోయారు. 13న ఉదయం బాధితుడి ఫిర్యాదు మేరకు శంషాబాద్ రూరల్ పోలీసులు వివచారణ చేపట్టి .. ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేసి ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

జీఎస్టీ సూపరింటెండెంట్ రవి రంజన్‌కు రిమాండ్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 22 (నమస్తే తెలంగాణ) : మెదక్ పట్టణంలో ఉన్న జీఎస్టీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రవిరంజన్ లంచం తీసుకున్న కేసులో అరెస్ట్‌కాగా.. శనివారం నాంపల్లిలోని సీఐడీ కోర్టు ఎదుట అధికారులు హాజరుపర్చారు. నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు వాదనల్ని వివిపిస్తూ.. రిమాండ్‌ను తిరస్కరించాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా అధికారులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారని వివరించారు. ఈ వాదనలను తోసిపుచ్చిన సీబీఐ కోర్టు జడ్జి రఘురామ్ నిందితుడికి 14 రోజులపాటు రిమాండ్‌కు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. .. ఓ హార్డ్‌వేర్ సంస్థ యజమాని తలారి కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీబీఐ అవినీతి నిరోధక విభాగం అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారుడికి చెందిన జీఎస్టీ ఖాతాను తొలగింపుపై ఫిబ్రవరి 24, 2024 లో అధికారి రవిరంజన్‌ను కలిశాడు. ఖాతాను రద్దు చేయవద్దని వేడుకున్నప్పటికీ నిరాకరించి ..రూ.10వేలు లంచం డిమాండ్ చేశాడు. ఫిబ్రవరి 5న రూ.8వేలు బాధితుడు ఇచ్చాడు. బాధితుడి ఫిర్యాదుతో సీబీఐ అవినీతి నిరోధక విభాగం అధికారులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు జీఎస్టీటీ అధికారిని కోర్టుకు హాజరుపర్చగా.. కోర్టు ఆదేశం మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

LOANS

★Mortgage, Housing, Personal Loans and Business Loans from 10 Lakhs to 30 Cr. in All National Banks and Private Banks and NBFC's. No. Advances. Cell: 9394671800. NT-329232

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

TOURS & TRAVELS

★నేపాల్, ముక్తినాథ్, పశుపతినాథ్ 21/05; కాశీ, అయోధ్య, నైమిశారణ్యం, ప్రయాగ్ 24/04; పంచారామాలు, అన్నవరం 18/04. SKVM టూర్స్. Ph: 7032000178. NT-330652

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

PLOT FOR SALE

★మంచి అవకాశం: యాదగిరిగుట్ట మండల పరిధిలో DTCP వెంచర్ నందు గజం కే. 8,999/- యాదాద్రి - మాసాయిపేట మెయిన్ రోడ్ ఫేసింగ్ వెంచర్. పదిరోజుల్లో పూర్తిగా డబ్బులు చెల్లించిన వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర: 9948047653. NT-329226

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీతో రియల్ బూమ్. 30 వేల ఎకరాలలో అత్యంత అభివృద్ధి చెందుతున్న 4th సిటీలో ప్లాట్లు కొనండి... మంచి రాబడి... 6 వేలకే 1 చ॥గజం. Cont: 8008091512. NT-329886

★Thimmaipally (Silent Wald) 800 yds. West Facing Open Plot for Sale @ 8,000/- p.yd. Neg. Clear Title, L.R.S. Paid. Suitable for investment. Cont: 7893992268. NT-00176

★Uppal, Dwaraka Nagar 180 Sq.yds., W/F, Well Developed, 40' Road, 1 Km from Highway, Nr. Balaji Hills, No Brokers. Ph: 9246508927. NT-331074

RENTAL PROPERTY

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

★Commercial Property available at Ispat Bhavan, Ranigunj 1100 Sft. for Office purpose at Third Floor, total No. of Floors 4 and Fully Furnished. Monthly Rent is 70K and 6 Months Advance. Monthly Maintenance Rs. 5,000/-, Car Parking Space is available for 1 No. Contact No: 9851582580, 9951016312. NT-09709

★Commercial Property available at Vaishnavi, Opp: Ispat Bhavan, Ranigunj, 1500 Sft. for Office purpose at 4th Floor. Total No. of Floors 5. Un-furnished. Monthly 70K and 6 Months Advance. Monthly Maintenance Rs. 5,000/-, Car Parking Space is available for 1 No. Contact No: 9851582580, 9951016312. NT-09710

★Residential Property available at Mahalakshmi Fortune, Opp: St. Ann's, West Maredpally, 2700 Sft. 3BHK Semi Furnished for Residential purpose at 4th Floor. Total No of Floors 5. Monthly Rent is 70K and 3 Months Advance. Monthly Maintenance is Rs. 5,000/-, Car Parking Space is available for 2 Nos. Contact No: 9851582580, 9951016312. NT-09711

★Residential Property available at Sri Chakra Avenue, Dairy Farm Road, Bowenpally, Flat available at 3rd Floor 1600 Sft. Furnished. Total No. of Floors 4, Monthly Rent is 35K and Three Months Advance. Monthly Maintenance is Rs. 2,000/-, Car Parking available for 1 No. Contact No: 9851582580, 9951016312. NT-09712

★Industrial Shed available at Jeedimetla and ready to occupy. Total area 16770 Sft. EOT Crane is also available with 30 Tons Capacity. Monthly Rent is Rs. 6 Lakhs and Security Deposit 6 Months. Contract Period is for 5 years and Notice Period is 6 Months. Contact No: 9851582580, 9951016312. NT-09713

★Open Plot 3200 Sq.yds. available at Shameerpet can be used for Stock Yard /Dumping Yard and Small Shed with Servant Borewell also available. Monthly Rent 65K and Six Months Advance. Contact No: 9851582580, 9951016312. NT-09714

FLAT FOR SALE

★New Flats for Sale at Surya Nagar, Alwal, 1125 Sft., 2BHK,1st, 2nd, 3rd, 4th Floors, Ready to Occupy, 5,000/- per Sq.Ft., UDS 48 Sq.yds. per Flat, Loan available, No Brokers. Ph: 9703361333. NT-329879

REAL ESTATE

★Good Investment on Highway Facing Open Plots, Flats & Independent Houses all are available within your budget. Price Starts from: 15 Lakhs to 2 Cr. For Details please Call me @ 7032025559. NT-337311

WANTED

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

★ఆఫీసులో పని చేయుటకు ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్లు కావలెను. అమీర్‌పేట్ చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. 9490413355. NT-331069

★మీరు VRS, రిటైర్డ్, గృహిణిలు మరియు ఇతరులు ఎవరైనా, ఎటువంటి పెట్టుబడి లేకుండా పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ ద్వారా నెలకు 75,000 నుండి ఆపైన సంపాదించుకునే సువర్ణ అవకాశం. సంప్ర: Ph: 7032025559. NT-337310

★Wanted Sales Girls & Boys for Marketing. Sagar Namkeen Company, Ramanthapur, KCR Nagar, Near Ambedkar Statue. 9849506039, 8712506039. NT-331075

★Required Staff at Hyderabad - Civil Engineer: B.Tech. 3 Yrs. Exp.; Ele. Engineer: B.Tech. 3 Yrs. Exp.; Mech. Engineer: B.Tech. 3 Yrs. Exp.; Architech: B.Tech. 3 Yrs. Exp.; Office Staff: Graduate 1 Yr. Exp. Send Resume Email: arhamgroup2006@gmail.com, Phone Number: 9552553301, 0253-2464431. NT-329861

★Office Assistant & Telecaller (Female) Inter / Degree Pass or Fail. Free Training. Salary: 15,000 - 25,000 + Commission. Ph: 7989762715. NT-336251

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-330663-All

CHANGE OF NAME

★I, NAVIN TAPAN, Son of Late Niharkanthi, Resident of 10-5-397/A, Tukaramgate, Secunderabad. I hereby declare that My Name is NAVIN TAPAN as Recorded in My Old Passport and in My Aadhar Card My Name is Recorded as NAVIN THAPAN BARUA. My Name should be considered / Changed as NAVIN THAPAN BARUA. NT-329883

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

CHANGE OF NAME

★I, SMRUTHI DHAVEJI CH, D/o. Chakravadhanula Subrahmanyam Dhaveji, R/o. H.No. 37-10/13, F.No. 301, SSK Residency, Defence Colony, Sainikpuri, Hyd-500 094, TG., have Changed My Name from CHAKRAVADHANULA SMRUTHI to SMRUTHI DHAVEJI CH. for all future purposes. NT-329884

★I, RUCHA DHODAPKAR, D/o. Shashank Anant Dhodapkar, Aged 23 Yrs., R/o. 3A 1707 SMR Vinay Fountainhead, Hydernagar, Hyderabad, TG-500 049 have Changed My Name to RUCHA SHASHANK DHODAPKAR as per affidavit No. Z484817, Dated 15/03/2025. NT-47835

★I, HIMABINDU, W/o. Pillella Sagar, Residing at 8-7/6/A/3/2, Road No. 8, Hema Nagar, Uppal, Hyderabad-500 039, has Changed My Name form PILLELLA HIMABINDU (Old Name) to MUMMIDI HIMA BINDU (New Name) for all Records purpose. NT-1916

★I, MOHAMMED UMAR CALCUTTAWALA, S/o. Yahya Calcuttawala, R/o. Flat No. 42039, Block-4, Wing-C, Janapriya Utopia Apt., Hyderguda, Rajendra Nagar (M), R.R. Dist, T.S. have Changed My Name as MOHAMMED UMAR CALCUTTAWALA SHAIKH. NT-336254

పేరు మార్పు

★మన్నం చంద్రశేఖర్, S/o. మన్నం తిరుపాలు, ప్లాట్ నెం. 41-44, ఫ్లాట్ నెం. 201, హైలాండ్ అపార్ట్‌మెంట్, ఇంకాయిన్ రోడ్, ప్రగతినగర్-500090లో నివాసముంటున్న నా పేరును మన్నం వేంకట చంద్రశేఖర్‌గా మార్చుకున్నాను. అఫిడవిట్ తేది: 18-03-2025, హైదరాబాద్. NT-09945

LOST

★I, LINGA KAVITHA, W/o. Linga Srinivas, R/o. 1-9-264/2, East Parsigutta, Hyderabad-20, have Lost My Original Passport No: T9939760 while shifting House. If found, please Cont: 8897738408. NT-336252

★I, MASANA RAMANADHAM, S/o. M. Veeraiah, R/o. H.No. 8-7-92/N/48, Hasthinapuram North Extn., Karmanghat, Saroornagar (M), R.R. Dist. I have Lost My Original Document No. 2754/2008 of Book-I, while I was travelling by Bike on 10/03/2025 from Hasthinapuram North Extn. to Hasthinapuram 'X' Road for getting Xerox Copies. If anybody found, please Contact: 9491310031. NT-331077

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

తల్లి డైరెక్షన్.. కొడుకుల యాక్షన్

డైమండ్ హిల్స్ చోరీ కేసులో తల్లీకొడుకుల అరెస్ట్

పరారీలో మరో ఇద్దరు కొడుకులు ..



బంజారాహిల్స్, మార్చి 22: ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా.. అనే సామెత మనందరికీ తెలిసిందే. ఈ సామెతకు అచ్చు సరిపోయేలా ఓ తల్లి.. తను దొంగతనాలు చేయడంతో పాటు తన ముగ్గురు కొడుకులను కూడా అదే వృత్తిలో దించింది. తాళం వేసిన ఇళ్లను గుర్తించడం.. తన కొడుకులను ఆ ఇంటికి పంపించి దొంగతనాలు చేయించడం.. చోరీసొత్తును గుట్టు చప్పుడు కాకుండా అమ్మడమే కాకుండా వారి తరపున లాయర్లను మాట్లాడి బెయిల్ ఇప్పించడం అలవాటుగా మార్చుకుంది. నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీ ఘటనల్లో నిందితురాలిగా ఉన్న సనా బేగం అలియాస్ సనా టైగర్ అలియాస్ సనా డాన్(48) తో పాటు ఆమె కొడుకు సోహైల్ (26)లను డైమండ్ హిల్స్ కాలనీలో చోరీ ఘటనలో అరెస్ట్ చేసిన ఫిలిం నగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. షేక్‌పేట సమీపంలోని డైమండ్ హిల్స్ కాలనీకి చెందిన మహ్మద్ ముజాహిద్ కమల్ అనే ఎన్ఆర్ఐ ఇంట్లో 34 తులాల బంగారం ఆభరణాలతో పాటు సుమారు రూ 4.5 లక్షల నగదు, విదేశీ కరెన్సీ చోరీ చేసిన ఘటనలో బండ్లగూడ ప్రాంతంలో నివాసం ఉంటున్న సనా బేగంతో పాటు ఆమె ముగ్గురు కొడుకులు మహమ్మద్, సాహిల్, సోహైల్ పాత్ర ఉన్నట్లు తేలింది. చోరీ సొత్తులో పది తులాల బంగారాన్ని టోలీచౌకి ప్రాంతంలో విక్రయించేందుకు వచ్చిన సనాబేగం, సోహైల్‌లను ఫిలిం నగర్ పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు.

పోలీసులను తప్పదోవ పట్టించేందుకు..

ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డైమండ్ హిల్స్ చోరీ ఘటనలో తల్లి సనా బేగం దైరెక్షన్లో ఆటోలో వచ్చి పారిపోయే క్రమంలో పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నిందితులు మహమ్మద్, సాహిల్‌లు అనేక రకాలుగా ప్రయత్నించారని తెలిసింది. చోరీ అనంతరం ఆటోలో నేరుగా బండ్లగూడలోనే తమ ఇంటికి వెళ్తే సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు గుర్తించే అవకాశం ఉందని భావించిన నిందితులు.. రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల్లోని కొన్ని బస్తీల్లో సుమారు రెండు గంటల పాటు తిరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. సుమారు 40 గంటల పాటు ఫిలింనగర్ క్రైమ్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వందలాది సీసీ కెమెరాలు జల్లెడ పట్టారు. వేర్వేరు మార్గాల్లో నిందితులు బండ్లగూడలోని ఇంటికి చేరుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంటికి వచ్చిన తర్వాత కొన్ని గంటలు అక్కడుండి.. కొంత సొత్తును తల్లికి ఇచ్చి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. సుమారు 500 దాకా సీసీ కెమెరాలను పరిశీలించిన అనంతరం బండ్లగూడలోని సనా బేగం ఇంటికి వెళ్లిన పోలీసులకు నిరాశ ఎదురైంది. పోలీసులు తన ఇంటికి వెళ్లారనే విషయం తెలుసుకున్న సనా బేగం తన రెండో కొడుకు సోహైల్‌తో కలిసి బంగారాన్ని అమ్మేందుకు వచ్చి పోలీసులకు చిక్కింది. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి నిందితురాలు సనా బేగంను వైద్య పరీక్షల కోసం స్థానికంగా ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ కూడా ఆమె హైడ్రామా చేసినట్లు తెలిసింది. తనకు ఆరోగ్యం సరిగాలేదని.. తనను అరెస్టు చేసేలా రిపోర్ట్ ఇస్తే తర్వాత జరిగే పరిణామాలకు మీదే బాధ్యత అంటూ సదరు వైద్యుడిని దబాయించిందని తెలిసింది. ఎట్టకేలకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఉస్మానియా ఆస్పత్రిలో పలు రకాల వైద్య పరీక్షల అనంతరం నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించారు. సనా బేగం మీద పలు పోలీస్ స్టేషన్లలో పరిధిలో 43 కేసులు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో చోరీ కేసుతోపాటు ఆర్గనైజింగ్ క్రైమ్ నిర్వహించే వారిపై కఠినంగా ఉండేందుకు కొత్తగా వచ్చిన బీఎన్ఎస్ 111 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి పది తులాల బంగారం స్వాదీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

ట్రేడింగ్ చిట్కాల పేరుతో మోసం

ఒకరు అరెస్ట్.. పరారీలో మరొకరు

సిటీబ్యూరో, మార్చ్ 22(నమస్తే తెలంగాణ): ట్రేడింగ్ చిట్కాల పేర